రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త





# ఉద్యమ స్ఫూర్తి

## సాంస్కృతిక దీప్తి

(రంగారెడ్డి/వికారాబాద్/మేడ్చల్-ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లా కేంద్రాలలో అత్యంత వైభవంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా.. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రితోపాటు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి ప్రత్యేకంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఉద్యమ వీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఉద్యమ స్ఫూర్తిని, సాంస్కృతిక వైభవాన్ని చాటాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో అమరవీరుల కుటుంబ సభ్యులను శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సన్మానించారు. సాంఘీక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులతో కలిసి తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన వేడుకలలో రాష్ట్ర సాధనలో అమరులైన ముగ్గురు కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు శాలువాలతో సన్మానించి పండ్లు, బోకేలు అందజేసి సత్కరించారు.

జిల్లా కేంద్రాలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు

అమర వీరులకు న ప్రముఖుల నివాళి

వారి త్యాగాలు చిరస్మరణీయమని ఉద్ఘాటన


వికారాబాద్ జిల్లా కేంద్రంలో..


కొంగరకలాన్‌లో నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు


రంగారెడ్డిలో..


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మేడ్చల్ కలెక్టర్


వికారాబాద్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్


మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న కేకే


రంగారెడ్డిలో అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# లక్షలాది మందికి లబ్ధి


అవతరణ వేడుకలలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల గణాంకాలను వెల్లడించారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద 2 లక్షల 96 వేల మంది రైతులకు రూ.217 కోట్ల ఆర్థిక సాయం అందించిందన్నారు.

రైతు బీమా పథకం ద్వారా ఇప్పటి వరకు 7,305 మంది రైతు కుటుంబాలకు రూ.365.25 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. ఆహార భద్రతలో భాగంగా జిల్లాలో 1,06,627 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, మొత్తం 3.54 లక్షల మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 16,050 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయగా, నిర్మాణంలో ఉన్న 11,575 ఇండ్లకు రూ.223 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించగా, జిల్లాలో 204 కోట్ల జీరో టికెట్లు వినియోగమయ్యాయని, దాదాపు రూ.977 కోట్ల ప్రయాణ ఖర్చు మహిళలకు ఆదా అయిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,13,371 మంది లబ్ధిదారులకు 13,91,607 సిలిండర్లు అందించి రూ.44.18 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.

గృహజ్యోతి పథకం ద్వారా 7,62,998 కుటుంబాలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.236.13 కోట్ల సబ్సిడీ భరించిందన్నారు.

చేయూత పెన్షన్ల కింద జిల్లాలో 1,90,950 మంది వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితరులకు ప్రతి నెల రూ.43.72 కోట్ల పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

సంక్షేమ పథకాల అమలులో రంగారెడ్డి జిల్లా ముందంజ

2.96 లక్షల మందికి రూ.217 కోట్ల రైతు భరోసా

7,305 మందికి రూ.365.25 కోట్ల పంట నష్ట పరిహారం

11,575 ఇందిరమ్మ ఇళ్లకు రూ.223 కోట్లు మంజూరు

1,90,950 మందికి ప్రతి నెల రూ.43.72 కోట్ల ఆసరా పెన్షన్

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 202526 ఆర్థిక సంవత్సరంలో 1,242 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.941 కోట్ల బ్యాంకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 11,498 మంది లబ్ధిదారులకు రూ.115.11 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు.

ఈ సంక్షేమ పథకాలన్నీ సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు.

# అణిచివేతను ధిక్కరించి ప్రగతి బాట

వికారాబాద్, ప్రభాతవార్త : సమైక్య రాష్ట్రంలో తెలంగాణ అణిచివేతకు గురైందని, నేడు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్ప తలరాతలు మారవనే వాస్తవాన్ని గ్రహించి, ఉవ్వెత్తున తెలంగాణ ప్రజానీకం ఉద్యమించి జూన్ 2, 2014న స్వరాష్ట్రాన్ని సాధించుకొన్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

**దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం**

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశం, ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత మొదటిసారిగా జనగణన రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ జనగణన ఎంతో అవసరమని, దీనివలన ప్రజల అవసరాలు, వాటికి అనుగుణంగా సంక్షేమ పథకాలు రూపొందించడం, నిధుల కేటాయింపులు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడం సులభమవుతుందన్నారు. ఈ జనగణనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు కింద వికారాబాద్ కు 38 కోట్లు మంజూరు చేయడం జరిందని, ఇందులో బాగంగా 213 ఎకరాలలో స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా అనంతగిరి పరిసర ప్రాంతాలలో టూరిజం అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. అనంతగిరి గుట్టను ప్రపంచ స్థాయి పర్యాటక కంద్రంగా, టెంపుల్ టూరిజం ప్రాజెక్టుగా వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరిందని తెలిపారు. జిల్లాలో ఉన్న 1,179 చెరువుల కింద 78 వేల ఎకరాలు ఆయకట్టు ఉందని, జిల్లాలోని అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అయిన కోటపల్లి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.90 కోట్లు మంజూరు చేసి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాగ్నా నదిపై రూ.43.45 కోట్లతో మిగతా 2లో



✦కాగ్నా నదిపై రూ.43.45 కోట్లతో 5 చెక్ డ్యాంలు

✦రూ.1,470 కోట్లతో ఉద్దండపూర్ ఎడమ ప్రధాన కాలువ పనులు

✦స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు కింద వికారాబాద్‌కు రూ.38 కోట్లు

✦వెయ్యి కోట్లతో టెంపుల్ టూరిజం

✦ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అనంతగిరి గుట్ట

✦శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త : జిల్లా సమగ్రాభివృద్ధికి అందరు భాగస్వాములు కావాలని, ఇదీ ప్రజా ప్రభుత్వ మని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు పేర్కొన్నారు. తెలంగాణ సాధించుకున్నాం సరే..దాన్ని నిర్మాణం చేసుకోవటం ఉద్యమంలో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపటానికి కృషి జరుగుతోందని ఆయన అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిసిపి సురేశ్‌కుమార్‌లు ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణను సాధించుకున్నామని, దాన్ని స్ఫూర్తిగా తీసుకుని మంచి తెలంగాణగను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు నివాళులు అర్పిస్తుననట్లు తెలిపారు. తెలంగాణను దేశంలోనే కాక, ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా రాణించటానికి సిఎం రేవంత్‌రెడ్డి విశేషకృషి చేస్తున్నారని కెకె అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రజా ప్రభుత్వం కొత్త విజన్‌తో ముందుకు వెళుతుందన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయటానికి ఆర్థికంగా రాణించటానికి విద్యుత్ బస్సులు కూడ నడపటానికి అందజేస్తుందని, ఇందిరా మహిళాశక్తి ద్వారా పలు యూనిట్స్ మంజూరు చేసి మహిళల్లో మార్పును కోరుకుంటుందన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. రాష్ట్రం, జిల్లాలు మరింత అభివృద్ధి, ప్రగతిని సాధించటానికి 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ద్వారా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047విజన్‌తో మిగతా 2లో


మేడ్చల్‌లో మాట్లాడుతున్న కేకే

# అసాంఘిక శక్తులపై నిఘా

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

షాద్‌నగర్, జూన్ 2, ప్రభాతవార్త : ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం సందర్శించి స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో శాంతిభద్రతల నిర్వహణ, నేరాల దర్యాప్తు, నివారణ చర్యలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, వినతిపత్రాల పరిష్కారం, నేర గణాంకాలు, శాఖాపరమైన కార్యక్రమాల అమలుపై సమీక్ష చేపట్టారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, ప్రజామిత్ర విధానంలో సేవలు అందించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గ్రామ పోలీసు అధికారులు (వీపీఓలు) గ్రామాల్లో సమాచార సేకరణను ముమ్మరం చేసి అనుమానాస్పద కదలికలు, కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని



షాద్‌నగర్ టౌన్ పోలీసులకు దిశానిర్దేశం చేస్తున్న సిపి

## మున్సిపల్ మేనేజర్ తీరుపై

# ఆర్పీల ఆగ్రహం

మెప్మా టీఎంసిపై నోరుపారేసుకున్నందుకు నిరసన

క్షమాపణ చెప్పడంతో సద్దుమణిగిన వివాదం


మున్సిపల్ మేనేజర్‌ను నిలదీస్తున్న ఆర్పీలు

తాండూరు, జూన్ 2, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ నోటి దురుసు వివాదాస్పదంగా మారింది. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వారోత్సవాల్లో మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, మెప్మా టిఎంసి రాజేంద్రప్రసాద్‌పై నోరు పారేసుకోవడం పెద్ద దుమారాన్ని రేపింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముగింపులో మెప్మా టిఎంసి రాజేంద్రప్రసాద్‌పై మేనేజర్ నరేందర్‌రెడ్డి నోరు జారారు. ఈ విషయంపై మున్సిపల్ ఆర్పీలు మేనేజర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారిపై నోటి దురుసుగా మాట్లాడటంపై నిలదీశారు. అక్కడే ఉన్న పలువురు నేతలు కూడా మేనేజర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తోటి అధికారిపై ఎలా నోరుపారేసుకుంటారని ప్రశ్నించారు. మేనేజర్ గతంలో ఆర్పీలను కూడా దరుసుగా మాట్లాడారని, ఇప్పుడు కూడా భోజనం చేసేందుకు కూర్చున్న అధికారిని అగౌరవ పరుస్తూ అక్కడి నుండి లేపడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనేజర్ నరేందర్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ సంఘటన గందరగోళంగా మారడంతో విషయం తెలుసుకున్న చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ, కమిషనర్ మధుసూధన్‌రెడ్డిలు కలగజేసుకున్నారు. వెంటనే మేనేజర్‌తో క్షమాపణ చెప్పించడంతో వివాదం సద్దుమణిగింది.

# బోనాలతో బొంద్రాయి చెంతకు..

భక్తిశ్రద్ధలతో మహిళల ర్యాలీ

షాబాద్, జూన్ 2, ప్రభాతవార్త : షాబాద్ మండలంలోని నాగంకుంట గ్రామంలో బొడ్రాయి పండుగను మంగళవారం గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో నెత్తిన బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి గ్రామ ప్రధాన వీధుల గుండా బొడ్రాయి అమ్మవారి ఆలయం వరకు చేరుకున్నారు. అనంతరం గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. తమ మొక్కులను తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామానికి సుఖశాంతులు, పంటలకు సమృద్ధిగా వర్షాలు కురవాలని భక్తులు ప్రార్థించారు. పండుగ వేడుకలు భక్తి, ఉత్సాహాల నడుమ కొనసాగాయి.



# నాటు సారా స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

రూ.40వేల విలువైన ముడి సరుకు స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్

నాటుసారాను పారబోస్తున్న ఎస్ఐ



2

మాన్‌సూన్ రెగట్టా 'జాతీయ సెయిలింగ్ టోర్నీ' షురూ 2

## అణిచివేతను ధిక్కరించి ప్రగతి బాట

(మొదటి పేజీ తరువాయి)

5 చెక్ డ్యాంలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.1,470 కోట్లతో ఉద్దండపూర్ ఎడమ ప్రధాన కాలువ పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. జుంటుపల్లి వాగు ప్రాజెక్టు ఆధునీకరణ, తాండూరు లోని గొల్ల చెరువు సుందరీకరణకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పలు ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్పీకర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తాండూరు, పరిగి శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్‌లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటచారి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య,వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

డాక్యుమెంట్ రూపొందించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలను, పలు మున్సిపాల్టీలను నగర అర్బన్ మున్సిపాల్టీలలో విలీనం చేయటంతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రాష్ట్రంలో రెండవ అర్బన్ జిల్లాగా రూపాంతరం చెందినట్లు తెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పేదలు గుడిసెల్లో నివసించరాదని, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం భావించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని, జిల్లాలోనూ పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి గృహ ప్రవేశాలు కూడ చేయించటం జరుగుతుందన్నారు. పేదల భవిషత్‌కు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందన్నారు. రైతులే ప్రభుత్వానికి వెన్నుదండ అని, వారిని రైతు భరోసాతో ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగ అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రీ-ప్రైమరీ స్కూల్స్‌ను 2వేలకు పైగా ప్రారంభించుకోవటం జరుగుతుందని, మేడ్చల్ జిల్లాలోనూ ప్రారంభం అవుతున్నట్లు వివరించారు. విద్యారంగంలో అంగన్‌వాడి కేంద్రాలు కీలకమని, ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను అభివృద్ధి చేస్తూ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, బ్రేక్ పాస్ట్ ఇవ్వటం ప్రోత్సహించటానికే అని అన్నారు. జిల్లాలో 18వేల702మంది మహిళలు ఉండి 1661మహిళా స్వయం సహాయక సంఘాలు ఉండి విజయవంతంగా పనిచేస్తున్నాయని కశవరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిసిపి సురేశ్‌కుమార్, డిఆర్‌ఓ మాలతి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిల్లా డివిఎంసి కమిటీ మెంబర్ ధన్‌రాజ్‌నాయక్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై నిఘా

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలతో సమన్వయం పెంచి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, అలవాటు నేరస్తులు, సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వ్యాప్తి, అక్రమ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, జూదం తదితర నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహిళల భద్రత, బాలల రక్షణ, వృద్ధుల సంక్షేమం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల ఛేదన, దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. శాంతి భద్రతలు, సామరస్య వాతావరణం, ప్రజా శాంతి పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ షిరీషా రాఘవేంద్ర, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ లక్షీ మ్మనారాయణ, పట్టణ సిఐ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో పోలీసుల తనిఖీలు

**జవహర్ నగర్ జూన్ 2 ప్రభాతవార్త :** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదులు, అడ్మిన్ ఎస్ఐ రాముూనాయక్ పోలీసు సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించిన ఏసీపీ చక్రపాణి, డబుల్ బెడ్‌రూమ్ నివాసితులకు భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా కాలనీలో గంజాయి సేవించే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ సైదులు, అడ్మిన్ ఎస్ఐ రాముూనాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు

**రూ.40వేల విలువైన ముడి సరుకు స్వాధీనం**

**బషీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** నాటు సారా తయారీ స్థావరాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బషీరాబాద్ ఎస్ఐ విట్టల్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని కోత్లపూర్ గ్రామంలో నాటు సారా తయారీ అనుమానాస్పద స్థలాల్లో మంగళవారం తనిఖీలు చేయగా రాథోడ్ రత్న్యానాయక్(56), బాల్యానాయక్(38) వద్ద నుండి భారీగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాథోడ్ రత్న్యా నాయక్ వద్ద నుండి 80లీటర్ల ముడి ద్రవాపదార్థం, 15కిలోల నవసాగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ పదిహేడు వేల వరకు ఉంటుందన్నారు. బాల్యా నాయక్ నివాసంలో 150లీటర్ల ముడి ద్రవాన్ని, కిలో నవసాగరాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీటి విలువ 40వేల వరకు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా, బషీరాబాద్ ఎస్ఐతో పాటు సిబ్బంది ఉన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ మెంబర్‌గా ఆసిఫ్ అలీ

**కడ్తాల్, జూన్ 2, ప్రభతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా కడ్తాల్ పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ అలీ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సుతో అసిఫ్ అలీకి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా అవకాశం లభించింది. తనకు ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ఎంపీ, ఎమ్మెల్యే, టీపీసీసీ అధ్యక్షుడు మహేందర్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆసిఫ్ అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## ముమ్మరంగా హైస్కూల్ నిర్మాణ పనులు

**నందిగామ, జూన్ 2, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యకు, విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాఠశాలల నిర్మాణాలు చేపట్టి వాటి రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నందిగామ సర్పంచ్ ,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ముకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నందిగామ మండల కేంద్రంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న హైస్కూల్ నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ కొమ్ము కృష్ణ తో కలిసి ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ సి నర్సింలు పరిశీలించారు. వీరితోపాటు వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ చించేటి కృష్ణగౌడ్, హైస్కూల్ పూర్వ విద్యార్థులు బి కృష్ణ యాదవ్, ఆర్ రఘునందన్ రెడ్డి, దార యాదయ్య, ఎర్రగారి రమేష్, గంగిశెట్టి శ్రీశైలం తదితరులున్నారు.

## సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్ దీపిక

**అడ్డగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త:** మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కు మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రాంగణంలో సీనియర్ సిటిజన్ల కోసం కెటాయించిన ఆసరా డేకేర్ కేంద్రంలో మరిన్ని సౌకర్యాలు మెరుగు పర్చేందుకు ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తెచ్చి నిధులు విడుదల చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. మంగళవారం నిర్వహించిన ఆసరా డేకేర్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ అభివృద్ధికి వారి సంక్షేమానికి ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

# అధికారిక కార్యక్రమంలో అనధికార షో..

## వేదికపై పార్టీ నేతల అలంకారంతో విమర్శలు

**వికారాబాద్, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమం ఎక్కడ జరిగినా..పార్టీ నాయకుల హడావుడి కనిపిస్తుంది. ఒక్కోసారి సంబంధిత శాఖల అధికారులను సైతం పక్కకు నెట్టి..పార్టీ నాయకులే ఫోటోలకు ఫోజులు ఇస్తారు. ఇదంతా అధికారులు గమనిస్తున్న ఏమి అనలేని పరిస్థితి నెలకొంది. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో పార్టీ నాయకులే దర్శనమిచ్చారు. వేదికపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ పార్టీ నాయకులు ఏ మాత్రం వెనుకంజ వేయకుండా వేదిక పైకి ఎక్కి కుర్చీ సర్దుకుని మరీ కూర్చున్నారు. కొందరు అధికారులు అభ్యంతరం తెలిపినా..వారిని పట్టించుకోకుండా వేదికపై ఆసీనులయ్యారు. వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు విజయ్‌కుమార్, మహిళా ప్రజా ప్రతినిధుల భర్తలు వేదికపై దర్శనమివ్వడంతో అధికారులు కాస్తా పెదవి విరిచారు. కొందరు స్వపక్షం నాయకులు సైతం వీరి తీరును తప్పు పట్టారు. ఏమాత్రం అర్హత లేకున్న వేదిక పైకి వెళ్ళి ఆసీనులవడం సరైంది కాదని, ఎవరికీ వారు స్వీయ పరిశీలన చేసుకుని ప్రోటోకాల్ నియమాలు పాటిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.




అవతరణ వేడుక వేదికపై ముఖ్యతిథులతో పాటు ఆసీనులైన పార్టీ నాయకులు



బహిరంగ లేఖను విడుదల చేస్తున్న జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జెఏసి నాయకులు

# పాలమూరు సమస్యలపై సిఎంకు జెఎసి లేఖ

**షాద్‌నగర్, జూన్ 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈనెల 4న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ప్రజా సంఘాల నాయకులు బహిరంగ లేఖను మీడియాకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో మాత్రం వెనుకబడిందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కృష్ణా జలాల్లో జిల్లాకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, షాద్‌నగర్ ప్రాంతంలో ప్రతిపాదిత పరిశ్రమలు మరియు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పాలమూరు జిల్లాలో వలసల సమస్య ఇప్పటికీ పూర్తిగా నివారణ కాలేదని, తాగునీరు, సాగునీరు, ఉపాధి, రహదారులు, పరిశ్రమలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని లేఖలో పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ప్రాంతీయ అసమానతలను తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా పాలమూరు ప్రాంత ప్రజల ఆకాంక్షలు పూర్తిగా నెరవేరలేదని, ముఖ్యమంత్రి జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని బహిరంగ లేఖకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిజీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, మందారం నరసింహులు, రామారావు, నరసన్న, కృష్ణయ్య, నరసింహులు గౌడ్, తిరుమలయ్య, కృష్ణ, సత్యం, మేకల వెంకటేష్, ముదిరాజ్, రవికుమార్, పద్మారం వెంకటేష్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వరదముప్పునకు నివారణ చర్యలు

**-సైబరాబాద్ సిపితో కలిసి కమిషనర్ సృజన క్షేత్రస్థాయి పర్యటన**



వరదముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎంసి కమిషనర్ సృజన

**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

వర్షాకాల సన్నద్ధత చర్యల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌తో కలిసి కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన నీటి నిల్వలు,వరద ముప్పు ఉన్న ప్రాంతాలను సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మల్కం చెరువు, ఖాజాగూడ చెరువు సమీపంలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భవనం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ), కొండాపూర్‌లో హర్షా టయోటా షోరూమ్ సమీప ప్రాంతం వంటి నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థల మెరుగుదల, నాలాల శుద్ధి పనులు, వరద నివారణ చర్యలు, నీటి నిల్వలు ఏర్పడకుండా చేపడుతున్న చర్యల పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలానికి ముందస్తుగా చేపడుతున్న అన్ని పనులను వేగవంతం చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులను ఆదేశం చారు. ముఖ్యంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచడం, నీటి ప్రవాహానికి అడ్డంకుల ను తొలగించడం, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కూడా వర్షాకాలంలో ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన, ప్రజా భద్రతకు సంబంధించి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని తెలిపారు. భారీ వర్షాల సమయంలో తలెత్తే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ తనిఖీలలో కూకట్‌పల్లి శేరిలింగంపల్లి జోన్ల జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ళలో చోరీలు చేసే పాత నేరస్థురాలి అరెస్టు




ఇన్‌స్పెక్టర్ దేవేందర్, డిఐ విష్ణువర్ధన్‌రెడ్డిల తో కలిసి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ సుధాకర్

**- రూ.15లక్షల సొత్తు స్వాధీనం**

**చాంద్రాయణగుట్ట, జూన్ 2, ప్రభాతవార్త :** రాత్రివేళ ఇంటి తాళాలు పగుల గొట్టి విలువైన బంగారు, వెండి నగలను అపహరించే ఒక పాతనేరస్థురాలిని బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుండి రూ.15లక్షల విలువ చేసే దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్, డిఐ ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఎ.సుధాకర్ వివరాలను వెల్లడించారు. బండ్లగూడ గౌస్‌నగర్ ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) కాలనీకి చెందిన ఎన్.గిరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 30వ తేదీన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వెళ్ళాడు. ఆ మరుసటి రోజు ( 31వ తేదీ) ఉదయం వారి కోడలు ఫోన్ చేసి మీ ఇంటి ప్రధాన ద్వారం తాళం విరగొట్టి ఉందని తెలిపింది. గిరిబాబు కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. అలమార తాళం విరిగి పోయి ఉండటం గమనించారు. అందులో దాచిన సుమారు 91 గ్రాముల బంగారం, కిలో వెండి నగలు కనిపించలేదు. నేరుగా వెళ్ళి బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, బృందాన్ని రంగంలోకి దింపారు. విచారణ క్రమంలో ఫిర్యాదు దారుడు స్థానికంగా ఉండే ఒక మహిళపై అనుమానం వ్యక్తం చేశాడు. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయట పడింది. మహబూబ్‌నగర్ జిల్లా, ఖానాపూర్ గ్రామానికి చెందిన పాతనేరస్థురాలు, కూలి పనిచేసే ఈడబ్ల్యూఎస్ కాలనీలో నివాసం ఉంటున్న కాపరి నర్సమ్మ (44)ను పోలీసులు లోతుగా విచారించగా ఫిర్యాదుదారుడితో ఉన్న పాతకక్ష్యల కారణంగానే వారి ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది. ఆమె చోరీ చేసిన సొత్తు నుండి 8.2 గ్రాముల బంగారం, కిలో వెండిని స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్లో వీటి విలువ సుమారు 15 లక్షల రూపాయలుంటుంది. కాగా నర్సమ్మపై మైలార్ దేవ్‌పల్లి పోలీసుస్టేషన్‌లో రెండు కేసులున్నాయి. పథకం ప్రకారం ఒక ప్రాంతాన్ని ఎంచుకొని ఆ బస్తీలో అద్దెకు దిగుతుంది.

## యాచారం అభివృద్ధికి రూ.2. కోట్లు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జూన్2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఈ పని చేస్తుందని ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం రోజున యాచారం సర్పంచి మస్కానీత శరణం స్థానిక ఎమ్మెల్యే కలిసి గ్రామ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధుల. ప్రొసిడింగ్ అందుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచి అనిత శరణం మాట్లాడుతూ. యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని మొగుల్లవంపు రోడ్డు త్వరలో నిర్మాణానికి నిధుల మంజూరు, యాచారం లో ఉన్న వాటర్ సమస్య కు ప్రతేక నిధులు 3 లక్షలు మోటర్ పైపు లైను మరమ్మతులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే గారు నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా గ్రామానికి సరిపడా మిషన్ భగీరథ వాటర్ ఇవ్వడానికి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి పని చేస్తున్న సర్పంచి మస్కా అనిత శరణంను ఎమ్మెల్యే అభినందిచారు. గ్రామ అభివృద్ధిలో ఎమ్మెల్యే ద్వారా మంచి పేరు తెచ్చుకున్నానని గ్రామ సర్పంచ్ అనిత శరణం అన్నారు.

## లిమ్స్ ఆస్పత్రిలో షార్ట్ సర్క్యూట్





**-కమ్ముకున్న పొగలు.. రోగులను బయటకు తరలించిన వైద్యులు**

**రంగారెడ్డి అర్బన్ జూన్2, ప్రభాతవార్త :** శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డులో రిఫ్రిజిరేటర్ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో క్షణాల్లోనే దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన డాక్టర్లు ఏసీ రూములకు అద్దాలను పగలగొట్టి రోగులను తొండుపల్లిలో ఉన్న మరో బ్రాంచ్ కి తరలించారు. డాక్టర్ల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు వచ్చి చూసేసరికి మంటలు లేకపోవడంతో అద్దాలను బ్రేక్ చేసి పొగ పోయే విధంగా చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ సురక్షి తంగా ఉండండి ఎవరు భయపడొద్దు అంటూ తెలి పారు. ఈ ప్రమాదానికి కారణాలు ఏమిటి అని దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎవ్వరికి ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో ఊపిరి పిలుచుకున్నారు.

## మాన్‌సూన్ రెగట్టా 'జాతీయ సెయిలింగ్ టోర్నీ' షురూ

**-తొలిరోజు సత్తాచాటిన మల్కాజ్‌గిరి కుర్రాడు నిల్కొండ మణి**




**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, దియాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసీహెచ్) ఆతిథ్యం ఇస్తోన్న 17వ మాన్‌సూన్ రెగట్టా జాతీయ ర్యాంకింగ్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ హుస్సేన్ సాగర్ వేదికగా మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజే గాలి వేగం తగ్గడం, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రిన్సి పల్ రేస్ ఆఫీసర్ చంద్రశేఖర్ దలై వాతావరణ పరిస్థి తులతో పోరాడుతూ షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన మూడు రేసులకు గాను కేవలం ఒక రేసును మాత్రమే పూర్తి చేయగలిగారు. అయితే, తెలంగాణకు చెందిన ప్రస్తుత జాతీయ ఛాంపియన్ రవి బన్నెలు (వైసీహెచ్) లైన్ జంప్ చేసి డిస్క్వాలిఫై కాగా, అతనితో పాటు రమీజా భాను, లోకేష్ కూడా రేసు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. వాతావరణం అనుకూలించకపోవడం తో మధ్యాహ్నం జరగాల్సిన అండర్18 రేసులు పూర్తిగా వాయిదా పడ్డాయి. ఈ ప్రతికూల పరిస్థితు ల్లోనూ నగరానికి చెందిన 13 ఏళ్ల నిల్కొండ మణి తొలి రేసులో అందరినీ ఆశ్చర్యపరుస్తూ మొదటి స్థా నంలో నిలిచాడు. హుస్సేన్ సాగర్‌లోని క్లిష్టమైన గాలి గమనాన్ని అంచనా వేస్తూ, 30 నిమిషాల పాటు సాగి న ఈ రేసులో తన సమీప ప్రత్యర్థి కంటే దాదాపు 2 నిమిషాల భారీ ఆధిక్యంతో మణి విజయం సాధించా డు. ఐదేళ్ల వయసులో భవనం పైనుంచి కిందపడి తలకు తీవ్ర గాయమై, ఒక చెవి తెగిపోయినప్పటికీ మణి ఏనాడూ అధైర్యపడలేదు. ప్రస్తుతం భారత నంబర్ 5 ర్యాంక్‌లో ఉన్న అతడు, మల్కాజ్‌గిరిలో పాత సామాన్లు సేకరిస్తూ జీవనం సాగించే తన తండ్రి నిల్కొండ మధు పట్టుదలతో, తెలంగాణ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో యాచ్ క్లబ్‌లో శిక్షణ పొందుతూ భారత నంబర్ వన్ స్థానం వైపు దూసుకెళ్తున్నాడు. ఇక బాలికల అండర్15 విభాగంలో సికింద్రాబాద్ క్లబ్‌కు చెందిన సృష్టి సింగ్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నీలో టాప్ సీడ్‌లుగా బరిలోకి దిగిన జాతీయ ఛాంపియన్ శృంగారి రాయ్ (సికింద్రాబాద్ క్లబ్), తెలంగాణ నంబర్ 2 ప్లేయర్ రమీజా భానులను వెనక్కి నెట్టి సృష్టి సింగ్ ఓవరాల్‌గా మూడో స్థానంలో, బాలికల విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. మొదటి రోజు ముగిసే సమయానికి బాలుర విభాగం లో నిల్కొండ మణి (1 పాయింట్) అగ్రస్థానంలో నిలవగా, బాలికల విభాగంలో సృష్టి సింగ్ (4 పాయింట్లు) టాప్‌లో నిలిచింది.

# కాలివేళ్లతో ..గవర్నర్ చిత్రపటం

**-ఆవిర్భావ వేడుకల్లో ప్రత్యేక కానుక**

**-గవర్నర్ దంపతులకు అందజేసిన దివ్యాంగురాలు వైష్ణవి**

**హైదరాబాద్,జూన్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుగుతున్న వేళ, అక్కడ చోటుచేసుకు న్న ఓ హృద్యమైన ఘటన అందరి హృదయాలను తాకింది. అది ఓ దివ్యాంగురాలి అభిమా నానికి, ఆత్మవిశ్వాసానికి, కళాప్రతిభకు ప్రతీకగా నిలిచిన అపురూప క్షణం. జీహెచ్‌ఎంసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవి చిన్ననాటి నుంచే జీవిత సవాళ్లతో పోరాడుతోంది.



గవర్నర్‌కు తానుగీసిన చిత్రపటాన్ని అందజేస్తున్న వైష్ణవి

అయితే శారీరక వైకల్యాన్ని ఆమె ఎన్నడూ తన కలలకు అడ్డంకిగా భావించలేదు. తన కాళ్లనే చేతులుగా మార్చుకుని చిత్రకళలో అసాధారణ నైపుణ్యాన్ని సాధించి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాపై ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా వ్యక్తం చేయాల ని వైష్ణవి నిర్ణయించుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ చిత్రపటాన్ని తన కాలి వేళ్లతో అద్భుతంగా చిత్రించింది. ఆ చిత్రాన్ని స్వయంగా గవర్నర్‌కు అందించాలన్న ఆమె కోరిక వేడుకల సందర్భంగా నెరవేరింది. గవర్నర్‌ను కలిసి తన కాలి వేళ్లతో గీసిన చిత్రాన్ని అందజేసిన వైష్ణవిని చూసి అక్కడున్న వారంతా భావోద్వేగానికి లోనయ్యారు. చిత్రాన్ని పరిశీలించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి కళారంగంలో తనదైన ముద్ర వేస్తున్న వైష్ణవి సంకల్పాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా వైష్ణవిని ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో, నగదు ప్రోత్సాహం అందజేశారు. ఆమెకు ఆశీస్సులు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

# హామీలపై ప్రశ్నిస్తే దూషణలా!: తలసాని

**సంజీవరెడ్డి నగర్, జూన్ 2, ప్రభాతవార్త:**

పరిపాలనలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసభ్య పదజాలంతో స్పందిస్తోందని మా జీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సనత్‌నగర్‌లోని బీకే గూడ పార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జాతీయ పతాకంతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ముఖ్య మంత్రి తన హోదాకు తగని భాషలో స్పందిస్తున్నారని ఆరోపిం చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె. చంద్రశేఖర్ రావు చేసిన పోరాటాన్ని గుర్తుచేసిన తలసాని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతులు, నిరుద్యోగులు సహా వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, రమేష్ గౌడ్, కొలను భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో కాంగ్రెస్‌కు ఒక్క స్థానమూ రాదు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్,జూన్ 2 ప్రభాతవార్త :** వచ్చే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు గంగిశెట్టి లిఖిత అమర్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ అంబర్‌పేటలో ఒక్క స్థానం కూడా గెలవదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గంలోని ఎనిమిది డివిజన్లలో గులాబి జెండా ఎగురవేస్తామని ఆయన జోస్యంచెప్పారు.

## గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ స్థాయి ర్యాంకు

**కొత్తూరు, జూన్ 2,ప్రభాతవార్త;**

కొత్తూరు మండలానికి చెందిన విద్యార్థి పాత్లవత్ గౌతమ్ జేఈఈ అడ్వాన్స్‌డ్2026 ఫలితాల్లో ప్రతిభ చాటాడు. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో గౌతమ్ ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరీలో 73వ ర్యాంకు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. కొత్తూరు తండాకు చెందిన పాత్లవత్ రవి నాయక్ కుమారుడైన గౌతమ్ చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తున్నాడు. కఠిన శ్రమ, పట్టుదలతో జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించాడు. ఐఐటీలో సీటు సాధించి ఉన్నత విద్యను అభ్యసించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా గౌతమ్ తెలిపాడు. కుమారుడు సాధించిన విజయంపై తండ్రి, బీఆర్ఎస్ నాయకుడు పాత్లవత్ రవి నాయక్ హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు గౌతమ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



గౌతమ్ (ఫైల్‌ఫోటో)

## ఈతకు వెళ్లిన యువకుడు మృతి

**మేడ్చల్, జూన్ 2, ప్రభాతవార్త :** సరదాగా ఈతకు వెళ్ళిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన కావలి ఉపేందర్ (22) మంగళవారం సాయంత్రం తన మిత్రులతో కలిసి ఈతకని గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ సమీపంలోని క్రషర్ దగ్గర ఉన్న లోతైన క్వారీ గుంత వద్దకు వెళ్లారు. గుంత నీటిలో స్నానం చేయడానికి దిగగా ఉపేందర్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. తోటి వారు విషయాన్ని గమనించి సమీపంలో ఉన్నవారికి తెలియజేయగా స్థానికులు వచ్చి అతనిని నీటి నుండి వెలికి తీయగా అతను అప్పటికే మృతి చెందాడు. కాగా మృతుడు ఇటీవలే ఓ ప్రయివేట్ కళాశాలలో బిటెక్ పూర్తి చేశాడు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత

**ధారూర్, ప్రభాత వార్త:**

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను రికవరీ చేయడంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ధారూర్ మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన బాబుమియా 2024 సెప్టెంబరులో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు.




బాధితునికి సెల్ ఫోన్ అందజేస్తున్న ఎస్సై సున్నం

దీనిపై ఆయన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ధారూర్ పోలీసులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఆధారంగా మొబైల్ ఫోన్ సిగ్నల్స్ ని ట్రేస్ చేసి, ఫోన్ ఎక్కడ ఉందో కనిపెట్టి దానిని స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన ఆ మొబైల్ ఫోన్‌ను ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్‌లో బాధితుడు బాబుమియాకు క్షేమంగా అందజేశారు. నెలల క్రితం పోగొట్టుకున్న తన ఫోన్ మళ్లీ చేతికి రావడంతో బాధితుడు బాబుమియా తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సై రాఘవేందర్‌కు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే అధైర్యపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని సూచిం చారు.

## కౌకూర్‌లో యువకుడు అదృశ్యం

**జవహర్‌నగర్ పోలీసులకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు**

**జవహర్‌నగర్, జూన్ 2, ప్రభాతవార్త:**

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్‌లో ఓ యువకుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం, కౌకూర్‌లోని హనుమాన్ టెంపుల్ సమీపంలో నివాసం ఉంటున్న ఆకుల మురళీకృష్ణ (34) తన సోదరుడు ఆకుల కిరణ్‌తో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 1వ తేదీన కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మురళీకృష్ణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసి గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. దీంతో మురళీకృష్ణ సోదరుడు కిరణ్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జిల్లా రవాణాశాఖ అధికారిగా సుభాష్‌చంద్రరెడ్డి

**వికారాబాద్, ప్రభాతవార్త :** జిల్లా రవాణాశాఖ అధికారి గా సుభాష్‌చంద్ర రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రవాణశాఖ అధికారిగా విధులు నిర్వహించిన పి. వెంకట్‌రెడ్డి ఆసిఫాబాద్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో సుభాష్‌చంద్ర రెడ్డి ఇబ్రహింపట్నం నుంచి వికారాబాద్‌కు బదిలీపై వచ్చారు. వాహనదారులకు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా జిల్లా రవాణాశాఖ అధికారి కార్యాలయానికి వచ్చి తనను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. మధ్యవర్తులను ఎట్టి పరిస్థితిలో ఆశ్రయించరాదని తెలిపారు. నిబంధనల ప్రకారం కార్యాలయ సేవలు కొనసాగుతాయని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నందారంలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**దౌల్తాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండలంలోని నందారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొడంగల్ కడ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇండ్లను ఘనంగా ప్రారంభించారు. అబ్ధిదారులకు ఇండ్లను అప్పగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఈ సంధర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్నేహ రాజ్‌గోపాల్, హౌసింగ్ ఏఈ వినోద్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల నాయకులు వెంకట్‌రావు, బోడి వెంకట్‌రెడ్డి, వీరన్న, వెంకట్‌రాములు, రాజశేఖర్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, స్థానిక వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఓవరాక్షన్

**బేగంపేట జూన్ 2,ప్రభాతవార్త :**

బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ గీతాంజలి స్కూలు ముందు ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ పోలీస్ యూనిఫాం కనిపించకుండా జర్కిన్ వేసుకుని బండిపైన కూర్చుని తన మొబైల్ ఫోన్‌లో ఫోటోలు తీస్తుండటం గమనించిన కొందరు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనదారుల ఫోటోలను ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్ లో కాకుండా తన మొబైల్ లో తీయడం విమర్శలకు తావిస్తుంది. వాహనదారులు గుర్తించకుండా పోలీసు యూనిఫాం కనిపించకుండా జర్కిన్ వేసుకుని మొబైల్‌లో ఫోటోలు తీయడం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. ఇదే విషయాన్ని ప్రశ్నించిన కొందరు వాహనదారులతో కూడా సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించినట్లు వారు ఆరోపించారు. ఇక్కడే ఫతేనగర్ బ్రిడ్జి కట్టమైసమ్మ ఆలయం జంక్షన్ లో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది కూడా ఇదే విధంగా వాహనదారులకు కనిపించకుండా కూర్చుని తమ మొబైల్స్‌లో ఫోటోలు తీస్తూ వాహనదారులకు ఛలాన్లు విధించడాన్ని పలువురు వాహనదారులు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఇలా వాహనదారులను చాటుగా ఫోటోలు తీస్తూ ఛలాన్లు విధించడంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం .!

**తాండూరు, జూన్ 2, ప్రభాతవార్త :** మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మహిళా వారోత్సవాలను మంగళవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ కమిషనర్ మధుసూధన్‌రెడ్డితో కలిసి మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిర మహిళా శక్తి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 212 సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వార రూ.28.19కోట్ల చెక్కును, 1001 సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ. 1, 61,64,759 చెక్కును, స్త్రీ నిధి ద్వార 332 సంఘాలకు రూ. 6.67 కోట్ల రుణాలను అందజేశారు. అదేవిదంగా సుమారు 1000మంది వీధి వ్యాపారులకు సంబంధించి రూ. 8కోట్ల చెక్కును, పట్టణానికి సంబంధించి 18,600మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాల బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళా సంఘాల ద్వార ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, తాండూరుకు కూడా 4 ఆర్టీసి బస్సులను ముఖ్య మంత్రి కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా మహిళా సంఘాల అభివృద్ధి కోసం వ్యాపార రంగాలలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు ఆదాయ వనరులు సమకూర్చాలనే ఉద్దేశంతో వడ్ల కొనుగోలు కేంద్రాలు, చిరు వ్యాపారాలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీ, మహిళా శక్తి క్యాంటీన్‌లు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వార విద్యా సంస్థలలో మౌళిక సదుపాయాల కల్పన మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

# ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**పెద్దేముల్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిషత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదికలో 45 మంది లబ్దిదారులకు శాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణలక్ష్మి, శాది ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు నేరుగా ఆర్థిక సహాయం అందడం వల్ల వివాహ ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. సంక్షేమ పథకాల అములో ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళా సాధికారత, కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి ఈ పథకాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారా సింగ్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, పెద్దేముల్ సర్పంచ్ డివై నర్సిములు, సోసైటి మాజీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, యువ నాయకులు సాయిని శ్రీనివాస్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

# మహనీయుల ఆశయాల కొరకే మల్లు రవి యాత్ర

**తలకొండపల్లి, కర్తాల, జూన్ 2,ప్రభాత వార్త:**

దేశంలోని మహనీయుల ఆశయాల సాధన కొరకు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లురవి రథయాత్ర ప్రారంభించారని, పలువురు నాయకులు కొనియాడారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా కర్తల మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో మహనీయుల ఆశయ సాధన కొరకు నిర్వహిస్తున్న జ్ఞాన ప్రచార రథయాత్ర బస్సును అంతర్జాతీయ మానవహక్కుల నాయకుడు పాల్ దివాకర్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కోచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణల చేతుల మీదుగా రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అంతర్జాతీయ హక్కుల నాయకుడు పాల్ దివాకర్ మాట్లాడుతూ ప్రపంచంలో హింస, వివక్షత లేని రాజ్యాస్థాపన కొరకు మానవజాతి పని చేయవలసిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ హక్కులను సంపూర్ణంగా సద్వినియోగపరుచుకునేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాలు అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు. అనంతరం నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండల కేంద్రాలు గ్రామాల్లో మహనీయుల పేరుతో రథయాత్ర నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ రథయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఉపయోగపడుతుందని, ఒక నెల రోజులపాటు ఈ యాత్ర ఏర్పాటు చేయడం పార్లమెంటు సభ్యులు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎంతో చొరవతో కమిటీ ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, అంతర్జాతీయ మానవ హక్కుల నాయకుడు పాల్ దివాకర్, ప్రచార రథ కోఆర్డినేటర్ జి సుధాకర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్ బీసీ కమిషన్ సభ్యులు నిరంజన్ కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ జిల్లా నాయకులు శివశంకర్, బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు సహదేవ్, అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాములు, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, రమేష్ బహుదూర్, బాలయ్య, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి, దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కార్యదర్శి జోగు రమేష్,, జర్నలిస్ట్ సంఘం నాయకులు దరువుల శంకర్, ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిడ్, సురేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు భూపతిరెడ్డి, సురేందర్, ప్రవీణ్, కురుమ సంఘం జిల్లా నాయకులు గొరిగే వెంకటయ్య, సానుగుల జంగయ్య బాలు, మిఠాయిపల్లి రమేష్ మీసాల రమేష్ తో పాటు ఆయా గ్రామాల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

# సిఎం నివాసంలో తెలంగాణా అవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొడంగల్, జూన్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెంఢాను అధికారులు ఎగురవేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, టిపిసిసి ప్రతినిధి ఎండీ. యుసుఫ్, కొడంగల్ నయ్యూం, మున్సిపల్ వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్‌లు తెలంగాణా అవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనగా తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంఈఒ, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్, మున్సిపల్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మేన్ జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా బిఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామపంచాయతీ కార్యాలయల్లో జాతీయ జెంఢాను ఎగురవేసి తెలంగాణా అవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



కొడంగల్‌లో సిఎం నివాసంలో రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

## మూడుచింతలపల్లి కమిషనర్‌గా వెంకటగోపాల్

**శామీర్‌పేట, జూన్ 2, ప్రభాతవార్త:**

మూడుచింతలపల్లి మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆర్. వెంకటగోపాల్ బాధ్యతలు చేపట్టటంతో ఆ మున్సిపల్ చైర్మన్ జాము రవి సన్మానించి స్వాగతించారు. మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన కమిషనర్‌ను చైర్మన్ జాము రవితో పాటు శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు సన్మానించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్ బదిలీ కావటంతో ఆయన స్థానంలో నూతన కమిషనర్‌గా ఆర్ వెంకట గోపాల్ బదిలీపై విచ్చేసి బాధ్యతలు చేపట్టారు. పలువురు కౌన్సిలర్లు, సిబ్బంది కూడ అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త:**

బిజెపి నాయకులు (సమాజంలో) ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు పనిచేయాలని, రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా కార్యచరణతో ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో బిజెపి-తెలంగాణ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 కార్యక్రమం రెండు రోజుల పాటు జరిగింది. మంగళవారం ముగింపు (సమారోప్) శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్‌రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, దేశ సేవే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రశిక్షకులకు సూచించారు. పార్టీ బలోపేతంగా ఉంటేనే విజయానికి పునాది అవుతుందని అన్నారు. సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి నాయకులు కృషి చేయాలని సూచించారు. బిజెపికి కార్యకర్తలే వెన్నుముకలని, నిస్వార్థ సేవ భావం, క్రమశిక్షణ, అంకిత భావంతోనే పార్టీ విజయాలకు ప్రధాన కారణం అవుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు, పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని చాటిచెప్పాలని గౌతమ్‌రావు సూచించారు. ఈ శిక్షణా ముగింపు కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జి. తిరుమల్‌రెడ్డి, ఎస్. వెంకట్‌రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు కంజుల సుగుణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమరం మోహన్‌రెడ్డి, గోను శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి. చంద్రశేఖర్‌యాదవ్, మాజీ జడ్పీటిసి శైలజ, లక్ష్మి, జిల్లా మీడియా కన్వీనర్ చలవాది ప్రవీణ్‌రావు, జిల్లాలోని 19డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రశిక్షకులు, నాయకులు, కార్యకర్తలు శిక్షణలో పాల్గొన్నారు.

## శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపికు పోలీస్ ఉత్తమ సేవా పతకం

**రంగారెడ్డి అర్బన్ జూన్2 ,ప్రభాతవార్త :**

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డ్స్‌లల్లో శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి నాగభూషణం పరికెకి తెలంగాణా పోలీస్ ఉత్తమ సేవా పతకం ప్రకటించింది. వారి నీతి నిజాయితీ మరియు విధి నిర్వహణలో అంకిత భావమే వారిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అధికారులు ,సిబ్బంది కుటుంబ సభ్యులు స్నేహితులు నాగభూషణంని శుభాకాంక్షలతో అభినందించారు. నాగభూషణం 1996 సంవత్సరం బ్యాచ్‌కి చెందిన సివిల్ ఎస్ఐ అంచెలంచలుగా ఎదుగుతూ ఎన్నో అవార్డ్స్ రివార్డ్స్ అందుకున్నారు. గత రెండు సంవత్స రాలుగా ట్రాఫిక్ ఎసిపిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు సూర్యాపేట డియస్పిగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు.



కమిషనర్ సిపి సజ్జనార్‌తో ట్రాఫిక్ ఎసిపి నాగభూషణం

## జెడ్పీహెచ్ఎస్ గట్టు ఇప్పలపల్లి విద్యార్థులకు అరుదైన గౌరవం



విద్యార్థులను సన్మానించిన గ్రామస్తులు

**తలకొండపల్లి జూన్2,ప్రభాత వార్త:**

తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలకు చెందిన ప్రతిభావంతురాలు గీతాంజలి ప్రతిష్ఠాత్మకమైన ట్రిబుల్ ఐటీ మహబూబ్‌నగర్లో ప్రవేశానికి ఎంపికై పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామములోనిపాఠశాలకు చెందిన విద్యార్థులు గీతాంజలి, అరుణ్ గ్రామీణ ప్రగతి సొసైటీ అందించే ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా వారికి ప్రతి సంవత్సరం రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందనుంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ఈ స్కాలర్‌షిప్ ఎంతో ఉపయోగపడనుంది. విద్యార్థుల ఈ ఘన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయులమార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. గీతాంజలి, అరుణ్‌లు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈకార్యక్రమములో గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**కుల్కచర్ల, జూన్ 2, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికుల సేవలు వెలికట్టలేనివని సర్పంచ్ గడ్డం వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో తెలంగాణ అవిర్బవ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్మికులకు దుస్తులు. బుట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిత్యం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. విధులను శుభ్రం పరుచడం, ప్రతి ఇంటికి తిరిగి చెత్తను సేకరించడం ద్వారావారు గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా కాపాడుతున్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామాభివృద్దిలో వారు పోషిస్తున్న పాత్ర ఎంతో కిలకమైంది అన్నారు. ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ సత్యానారాయణ, ఉప సర్పంచ్‌శాంత మొగులయ్య, మురళికృష్ణ, రమేష్, వార్డు సభ్యులు శ్రీలత శ్రీశైలం, వెంకటమ్మ, లక్ష్మి గ్రామ నాయకులు శ్రీనివాస్, నర్సింలు సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణి చేస్తున్న నేతలు

## భూసార పరీక్షల ఆధారంగానే సమతుల ఎరువులు వినియోగించాలి




పోలారం గ్రామంలో నిర్వహించిన సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమంలో రైతులకు సూచనలు చేస్తున్న ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ పి. రత్న కుమార్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ తదితరులు.

**షాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** రైతులు తమ భూముల్లో నేల పరీక్షలు నిర్వహించి, వాటి ఫలితాల ఆధారంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని నూనెగింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ పి. రత్న కుమార్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన"క్షేత్ బచావో అభియాన్" (వ్యవసాయ భూముల పరిరక్షణ ప్రచారం) కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండలంలోని పోలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మోముల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలో పోషక లోపాలను గుర్తించేందుకు రైతులు విధిగా నేల పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. నత్రజని, భాస్వరం, పొటాష్, ఉదజని (పిహెచ్) స్థాయిలను పరీక్షించే విధానంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. భూమి సారాన్ని పెంచేందుకు పశువుల ఎరువు, పచ్చిరొట్ట పైర్లు, జీవన ఎరువులు, పంట మార్పిడి, చెరువు మట్టి వినియోగం వంటి పద్ధతులను అనుసరించాలని సూచించారు. సమగ్ర ఎరువుల యాజమాన్య విధానాలు, సస్యరక్షణ చర్యలు, నేల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, దిగుబడులు పెంచే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతికతతో పాటు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ ఎరువులు, పురుగుమందుల తయారీపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ రమేష్, గ్రామ సర్పంచ్ మోముల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామస్తులు కిషన్ నాయక్, బల్వత్ రెడ్డి, సుష్మాతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొడంగల్ బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్టీసి ఎండి నాగిరెడ్డి



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసి ఎండి నాగిరెడ్డి



కొడంగల్ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసి ఎండీ

**కొడంగల్, జూన్ 2,ప్రభాతవార్త:**కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పరిశీలించారు. మంగళవారం హైద్రాబాద్ నుండి కొడంగల్ బస్టాండ్‌కు చేరుకున్న ఎండీ నాగిరెడ్డి కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్‌లతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల్లో నర్సరీ, పార్కింగ్ స్థలం, దుకాణాల సముదాయాలను పరిశీలించారు. అనంతరం సమస్యలపై కంట్రోలర్, ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్‌లో నూతన బస్టాండ్ నిర్మాణానికి సత్వరమే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నూతన బస్టాండ్‌తో పాటు బస్టాండ్ ప్రహరి చుట్టూ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎండీ వెల్లడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎండీ. ముస్తాక్ తదితరులున్నారు.


కడ్తాల్



మొయినాబాద్


నందిగామలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ



తహసీల్దారు కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న తహసీల్దారు జగదీశ్వర్

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కడ్తాల్, జూన్ 2, ప్రభత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రంలో మొదటగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జయశ్రీ, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సైదిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సుజాత, సింగల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాతో పాటు పలు కార్యాలయాల్లో, పాఠశాలలో, పార్టీ కార్యాలయాల్లో, జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకొని వారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**మొయినాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మొయినాబాద్ మండల, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో కార్యాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.మొయినాబాద్ మండల చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణులు జెండాను ఎగరవేసి తెలంగాణ ఉద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలు, ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షగా కొనసాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని చివరకు ఫలితాన్నిచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూతెలంగాణ సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, 1200 మంది అమరవీరుల ఆత్మబలిదానాలు రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసాయని అన్నారు. వారి త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని స్పష్టం చేశారు. జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడి ప్రజల స్వప్నం సాకారమైందని, ప్రస్తుతం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉద్యమకారులు, యువకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామలో మురిసిన మువ్వన్నెల జెండా

**నందిగామ, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో జాతీయ పథకాలు రెపరెపలాడాయి. నందిగామ గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఎమ్మార్వో కార్యాలయం ముందు తహసిల్దార్ సైదులు, ఎండిఓ కార్యాలయం ముందు సూపరింటెండెంట్ రాజ్ కుమార్, పిఎసిఎస్ కార్యాలయం ముందు చైర్మన్ రాజగోపాల్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ ప్రసాద్, హైస్కూల్లో హెచ్ఎం సుధాకర్‌లు జాతీయ పతాకాలు ఎగురవేశారు. రంగాపూర్‌లో సర్పంచ్ గోవు అంజమ్మ, మేక గూడలో సర్పంచ్ రమావత్ మారు రాజునాయక్, సిడి తాండాలో మూడ వత్ గబ్రు చౌహాన్, అప్పారెడ్డిగూడలో సర్పంచ్ మల్లేష్, అంతిరెడ్డి గూడలో సర్పంచ్ గద్దల మంజుల యాదగిరి, బుగోని గూడలో సర్పంచ్ సాలయ్య, బండోనిగూడలో జెట్టా కుమార్, ఈదులపల్లిలో సులోచన గణేష్ గౌడ్, చేగూరులో సర్పంచ్ మంకాల శ్రీశైలం జాతీయ పతాకాలను ఎగరవేశారు.

## తెలంగాణ ప్రజల ఆశయాలు ఇంకా నేరవేరలేదు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 2, ప్రభాత వార్త:** తెలంగాణ ఏర్పాటుతో ప్రజల అశయాలు ఇంకా నేరవేరలేదని సిపిఐ నాయకులు ఎల్లయ్య అన్నారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ కేవల్. మహేంద్రా నగర్ కాలనీలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిపిఐ నాయకులు ఎల్లయ్య జెండా ఏగురవేశారు. అనంతరం మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆశయాలు నేరవేరలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు జయచందర్, ఎస్‌కె. అన్వర్ పాషా, చౌదరి, రాము, శ్యామ్, రాజు, యాదగిరి, బాల నర్సింహ, విజయ, పద్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**కొత్తూరు, జూన్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దీపిక, డిప్యూటీ సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డు సభ్యులు మీసాల స్వప్న, సదానందం, మైలారం శ్రీదేవి దయానంద్, గట్టు లక్ష్మి మ్మ చంద్రయ్య, పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, మైలారం దేవేందర్, గుండు జ్ఞానేశ్వర్, మోడీ వినోద్ దర్శన్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆవిర్భావ వేడుకలు

**కందుకూరు. జూన్ 2. (ప్రభాతవార్త):**

కందుకూరు మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం తెలంగాణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అధికారులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలను ఎగురవేయగా, ప్రజాప్రతినిధులు ఆయా పార్టీల కార్యాలయాల వద్ద, సర్పంచులు పంచాయతీ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జండాలను ఎగురవేశారు, కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ గోపాల్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సరిత, పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాలను ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాలలో రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం

**చేవెళ్ల, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడుతాయనే ఆరాటం, నిరాహార దీక్షలు,నిద్రలేని రాత్రులు రాస్తారోకోలు,రైల్ రోకోలు,బంద్‌లు,అరెస్టులు,లాఠీ దెబ్బలు, బహిరంగ సభలు,ధూం ధాంలు,సాగర హోరాలు,మిలియన్ మార్చులు,ఒకటా రెండా ఎవరికి తోచిన విధంగా వారు అందరం ఒక్కటై పోరాడిన అపూరూప దృశ్యం..కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో తేలిపోవాలనే మొండి పట్టుదలతో కేసీఆర్ గారి ఆమరణ దీక్ష ఒకదిక్కు.. మా ప్రాణం పోయినా పర్వాలేదు కానీ తెలంగాణ రావాలనే తెగింపుతో తమ ఆత్మార్పణలతో ఉద్యమాన్ని మండించిన అమరుల త్యాగం మరోదిక్కు....ఇలా అనేక త్యాగాలతో అవతరించిన రాష్ట్రం తెలంగాణ..పోరాటంలో కొవ్వొత్తులై మండి ఉద్యమాన్ని వెలిగించిన అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ..ఎన్ని ఇబ్బందులకైనా ఓర్చి ఎత్తిన జండా దించక వీరోచిత మైన పోరును నడిపిన తెలంగాణ ఉద్యమకారులకు, ఉద్యమ వందనాలు తెలుపుతూ చేవెళ్ల మండల మునిసిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పెదొళ్ళ ప్రభాకర్ ,మాజీ ఇంచార్జ్ దేశమల్ల ఆంజనేయులు గారు జాతీయ జెండా మరియు తెలంగాణ పార్టీ(బీఆర్ఎస్) జెండాని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పట్లోల్ల కృష్ణా రెడ్డి,మాజీ ఎంపిపి మల్లారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఉద్యమకారులు శేరి రాజు,2వ వార్డు కౌన్సిలర్ సువర్ణ చందు, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, 7వ కౌన్సిలర్ మంగమ్మ మల్లేష్ , తలారి యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రామాగౌడ్, జావేద్, పాండు ,శేరి శివారెడ్డి, మాణిక్య రెడ్డి,దండు సత్యం,బ్యాగరి నర్సింలు, దేవుని పురుషోత్తం , అత్తిలి భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ రవికుమార్,చాకలి కృష్ణ,టి.రాజు,కృష్ణ, పృథ్వీరాజ్, మహేందర్ , ఇమ్రాన్,తదితరులు పాల్గొనడం జరిగింది

## తహసిల్దారు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 2,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగ జరుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జాతీయ జెండావిష్కరణ చేశారు. అలాగె ఆయా పార్టీల నాయకులు తమ పార్టీ కార్యాలయాల ముందు జెండా ఎగరవేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసి అనంతరం సీట్లు పండ్లు పంపిణీ

**తలకొండపల్లి, జూన్ 2, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం సీట్లు పండ్లు పంపిణీ చేశారు .స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ కుమార్, పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ జానకిరామ్ రెడ్డి, సింగల్ విండో కార్యాలయంలో గట్ల కేశవరెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ చాంప్లా నాయక్, ఎంపీడీవో సీతారామమ్మ, తలకొండపల్లిలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్, లింగరావుపల్లిలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, పడకల్లో సర్పంచ్ దోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి, చీపునుంతల గ్రామంలో సర్పంచ్ గుజ్జుల రంగమ్మ ఆశన్న, వెంకట్రావుపేట గ్రామంలో సర్పంచ్ ఇమ్మడి మహేష్, రాం పూర్ గ్రామంలో సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అధికారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలి

**మేడ్చల్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో జెండా ఆవిష్కరణ

**కొడంగల్ రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు డి.లక్ష్మి వెంకటయ్య, ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. అదే విధంగా పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులు, వారి తల్లి దండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంతో మంది త్యాగాలతో తెలంగాణ ఏర్పాడింది

**కుల్కచర్ల,జూన్ 2,(ప్రభాతవార్త):** ఎంతో మంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బిఆర్ఎస్ సినియర్ నేత కేబి రాజు అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో తెలంగాణ అవిర్బవ దినోత్సవం సందర్భంగా గ్రామా అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం జెండా ఎగర వేసి జై తెలంగాణ అంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసిఆర్ ఎంతో కృషి చేసిందని ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, పుల్లయ్య, నాయకులు సత్యయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవం

**మోమిన్‌పేట్, జూన్ 2. ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోమిన్‌పేట్ కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విధ్యాసంస్థలు, ప్రభుత్వాధికారులు, ఆయాశాఖల సిబ్బంది, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్థానిక పెద్దలు భారీ ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యమాన్ని ఘనంగా నిర్వహించారు. మోమిన్‌పేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ సృజన సాహిత్య, అలాగే తహశీల్దారు కార్యాలయంలో ఎంఆర్ఓ రవిందర్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతి కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

**దౌల్తాబాద్,జూన్ 2,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా,ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు,సిబ్బంది జాతీ య పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. మండ లంలోని ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని,అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు,అధికారులు స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో మండల స్థాయి అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు,మండల నాయ కులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక

**జవహర్ నగర్,జూన్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్ నగర్‌లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, అస మానతలు, అవ మానాలు, అణిచి వేతల నుండి విముక్తి పొంది స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన చారిత్రక


తెలంగాణ అవిర్బవ దినోత్సవంలో పాల్గొన్న నేతలు

దినమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషిని గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షి ంచారు.

## జాతీయజెండా ఎగురవేసిన డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి



ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిసి వాణి

**ఘట్‌కేసర్, జూన్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పార్టీల కార్యాలయాలు, కూడళ్ల వద్ద ఆయా పార్టీల నాయకులు తెలంగాణతల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాళ వేసి నివాళులు అర్పించి జెండావిష్కరణ గావించారు. ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి, తహసీల్ కార్యాలయంపై తహశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, కమ్యూనిటి ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ లింగమూర్తి, పశువైద్యశాల వద్ద పశువైద్యాధికారిణి పద్మిని, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎస్ఆర్ఓ నవీన్‌కుమార్, ఎదులాబాద్ రైతు వేదిక వద్ద వ్యవసాయాధికారిణి లావణ్య, మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఇంచార్జ్ ఎంఈఓ రాములు, ఎన్ఎఫ్‌సీనగర్ సీనియర్ సిటిజన్ల కార్యాలయంలో డిసీ వాణి, ఘట్‌కేసర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం విజయ, వాసవీటవర్స్ వద్ద డిసిసి కార్యదర్శి మామిండ్ల ముత్యాలుయాదవ్, బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్‌లు జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పణ గావించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, నాయబ్ తహశీల్దార్ చంద్రశేఖర్, గిర్దావర్ సాయిరాం, కావ్య, సొసైటీ ఎండి రాహుల్‌రాజ్, డిఐ శ్రీనివాస్, ఎస్ఐలు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, రాఘవేందర్, హీనా, డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, జేఏసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు బాలగౌని నర్సింహులుగౌడ్, వేముల సంజీవగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, కందుల కుమార్, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఇటిక్యాల రామకృష్ణారెడ్డి, వడ్య మహేందర్ నాయక్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్ జహంగీర్, కుతాడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు

**తాండూరు, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తాండూరులో ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాతో పాటు విద్యాసంస్థలలో, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేసి సంబరాలు నిర్వహించారు. తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరు వేశారు. అదేవిదంగా వివిధ ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిదంగా పట్టణంలోని వివిధ పార్టీ కార్యాలయాల్లో పార్టీ నేతలు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిదంగా తెలంగాణ జనసమితి, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లోని జయశంకర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. జయశంకర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఇందిరాచౌక్‌లోని జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, టీపీసీసీ జిల్లా అధ్యక్షులు ధారా సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, పాఠశాలలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార కోఆర్డినేటర్ కరణం పురుషోత్తంరావు, టిజెఎస్ కన్వీనర్ సోమశేఖర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విజయ విద్యా లయ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార కోఆర్డినేటర్ కరణం పురు షోత్తంరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.


జయశంకర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నేతలు.

# మత్తుపదార్థాలు, మద్యానికి అలవాటు కావద్దు: ఎసిపి

**ఘట్‌కేసర్, జూన్ 2, ప్రభాతవార్త:** యువత డ్రగ్స్, ఆల్కహాల్ అలవాట్లకు దూరంగా ఉండాలని మేడిపల్లి డివిజన్ ఏసీపీ మోహన్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని బ్రూక్‌బాండ్ వ్యాలీలో మంగళవారం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేడిపల్లి ఏసీపీ మోహన్‌కుమార్ కాలనీవాసులతో మాట్లాడుతూ యువత డ్రగ్స్, అల్కహాల్‌కి బానిస కావద్దని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ రవాణ, విక్రయాలు జరిపితే సమాచారం అందించాలని టోల్‌ఫ్రీ నెంబర్ 1908కి లేదా పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా శ్రద్ధగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, ఎస్ఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.


కాలనీ వాసులకు సూచనలు చేస్తున్న
మేడిపల్లి ఎసిపి మోహన్‌కుమార్

# అమరుల త్యాగాలు, ఉద్యమాలతోనే తెలంగాణ ఏర్పాటు

**శామీర్‌పేట, జూన్ 2, ప్రభాతవార్త:**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ అమరుల త్యాగ ఫలితం, మలిదశ ఉద్యమాలతోనే తెలంగాణ సాధించామని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పలు చోట్ల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అమరులకు జోహార్లు అర్పించారు. మంగళవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, శామీర్‌పేట డివిజన్ పరిధిలో ఆయా మండలాల వివిధ గ్రామాల్లో న్యూ తెలంగాణ అవతరణ దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో సొసైటీ వైస్‌చైర్మన్, డైరక్టర్లు, సిఇఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లిఖార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో ఆయనతో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో కమిషనర్ వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ జాము రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటగోపాల్, వైస్‌చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండలంలోని సొసైటీ వద్ద శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ బిక్షం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మినారాయణ, మురళీగౌడ్, హరగోపాల్, శంకర్‌గౌడ్, ధర్మారెడ్డి, నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించటంలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వటంలోనూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి సోనియాగాంధీ కీలకమని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరువీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని జైపాల్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ సంస్థల, ప్రైవేట్ సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీష కృష్ణారెడ్డి,పాల్గొన్న కమిషనర్ వెంకట్‌రెడి ్డ,పలువురు ప్రజాప్రతినిధుల దృశ్యం

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాల ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, జూన్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని వాసవీ టవర్స్ ఆవరణలో కాంగ్రెస్ జెండా వద్ద మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ గావించి జాతీయగీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు తినిపించారు. ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద డిసిసి ఉపాధ్యక్షులు జెండావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచులు వేముల మమత, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు కంచర్ల వెంకట్‌రెడ్డి, నానావత్ సురేశ్‌నాయక్, వేముల శంకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.